తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం 14 జూన్ 2026
పేజీలు : 8
Follow :




## అమావాస్యపై అపోహలు వీడాలి..
# విద్య అనే వెలుగుకు శ్రీకారం చుట్టాలి

**సోమవారమే పాఠశాలల ప్రారంభం.. పిల్లలను స్కూల్‌కు పంపాలా వద్దా అనే సందిగ్ధంలో కొందరు తల్లిదండ్రులు**

**సిరికొండ జూన్ 13(జనం సాక్షి ):**
రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో అదే రోజు అమావాస్య రావడంతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు. సంప్రదాయాలు, ఆచారాలను పాటించే కుటుంబాలు అమావాస్య రోజున కొత్త పనులు ప్రారంభించకూడదని భావిస్తుండగా, మరోవైపు విద్యకు ఆటంకం కలగకూడదని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.
అయితే విద్యావేత్తలు, పండితులు, మేధావులు మాత్రం అమావాస్యపై ఉన్న అపోహలను వీడి పిల్లలను నిర్భయంగా పాఠశాలలకు పంపాలని సూచిస్తున్నారు. అమావాస్య అనేది ఖగోళ శాస్త్రపరంగా చంద్రుడు భూమి నుంచి కనిపించని దశ మాత్రమేనని, దీనికి విద్యాభ్యాసం లేదా నిత్యజీవిత కార్యకలాపాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉంటుందని శాస్త్రీయ ఆధారాలు లేవని చెబుతున్నారు. అమావాస్యను చాలామంది చీకటికి ప్రతీకగా భావించినప్పటికీ, వాస్తవానికి అది కొత్త వెలుగులకు నాంది పలికే రోజు. అమావాస్య అనంతరం చంద్రుడు మళ్లీ తన కళలను ప్రారంభించి క్రమంగా వెన్నెలను విరజిమ్ముతాడు. ప్రకృతిలో చీకటి తర్వాత వెలుగు వచ్చినట్లే, అమావాస్య కూడా కొత్త ఆరంభాలకు సంకేతంగా నిలుస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.వేసవి సెలవుల అనంతరం ప్రారంభమవుతున్న కొత్త విద్యా సంవత్సరంలో మొదటి రోజు విద్యార్థులకు ఎంతో కీలకమైనది. కొత్త తరగతులు, కొత్త పాఠ్యాంశాలు, కొత్త ఉపాధ్యాయులు, కొత్త లక్ష్యాలతో విద్యా ప్రయాణానికి శ్రీకారం చుట్టే రోజున కేవలం అమావాస్య అనే కారణంతో పిల్లలను ఇంట్లో ఉంచడం సరైన నిర్ణయం కాదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. **మిగతా 3లో**



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

**కరీంనగర్ బ్యూరో , జూన్ 13 (జనంసాక్షి) :**
మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు పై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతిమిత్ర” కరీంనగర్ జిల్లా అడహక్ కమిటీ ఎంపిక

### రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్

**కరీంనగర్ అర్బన్, జూన్ 13 (జనంసాక్షి) :**
“ప్రకృతి మిత్ర” కరీంనగర్ జిల్లా అడహక్ కమిటీ కార్యవర్గాన్ని సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో గీత భవన్ సమీపంలో గల ఓ ప్రైవేట్ కార్యాలయంలో ఎంపిక చేశారు. అధ్యక్షునిగా కొత్తూరి ముకుందం, ప్రధాన కార్యదర్శిగా ఎస్.హర్జిత్ సింగ్, కోశాధికారిగా గద్దె రవికుమార్, సలహాదారులుగా డా. సబ్బని లక్ష్మీనారాయణ,డా. సంగోజు మనోహరాచారి, ఉమ్మెంతల రఘురాం రెడ్డి , కె.అనంతా చార్య, మాడిశెట్టి గోపాల్, చాడ జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బత్తిని శ్రీనివాస్, కట్ట రామస్వామి, సంయుక్త కార్యదర్శులుగా షౌకత్ హుస్సేన్, కొత్తకొండ శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా ఈద కుమార్, తేలు విజయ,రాజేష్ భరద్వాజ్, కార్యవర్గ సభ్యులుగా పుల్లె సత్యనారాయణ, శ్రీ రామోజీ రవికుమార్




ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో యోగేశ్వర్ మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా “ప్రకృతిమిత్ర” ఆధ్వర్యంలో వివిధ ప్రకృతి రక్షణ అంశాలు, చెట్టు, మట్టి, గాలి, నీరు, జీవ వైవిధ్య రక్షణ, సింగిల్ యూస్ ప్లాస్టిక్, కాలుష్య నివారణ తదితర అంశాలపై ప్రజల్లో, యువత, విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రకృతి మిత్రులుగా ప్రోత్సహించడం సంస్థ ప్రధాన ఉద్దేశాలు అన్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సభ్యులు తమ అభిప్రాయాలు సూచనలు తెలుపుతూ మాట్లాడారు. ప్రకృతి రక్షణకై కృషి చేసే ఆసక్తి గలవారు, వృక్ష, పక్షి ప్రేమికులు, మిద్దె తోట, పెరటి తోట, కిచెన్ గార్డెన్ నిర్వాహకులు సెల్ నెంబర్ లో 9849254747 ను సంప్రదించవచ్చు అని తెలిపారు.



## టీజీఎస్ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం తాజా పురోగతిపై స్పష్టత

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13 జనంసాక్షి :**
టీ జి ఎస్ ఆర్ టి సి ప్రభుత్వంలో విలీనం తాజా పురోగతి తదితర అంశాలమైన శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ రీజనల్ కార్యాలయంలో రీజనల్ మేనేజర్ ఎస్ జి వి కె మూర్తి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూప్రియమైన కార్మిక ఉ ఉద్యోగ సోదరులారా... మన సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలనేది మీ అందరి చిరకాల స్వప్నం.ఈ చారిత్రాత్మక నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సానుకూలంగా ఉందనే విషయాన్ని మీ అందరికీ తెలియజేయడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను.గత ఏప్రిల్ సమ్మె సమయంలో ముఖ్యమైన మూడు అంశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలించి సానుకూలంగా పరిగణించింది.ఇందులో 2021 వేతన సవరణ యూనియన్ల పునరుద్ధరణ మరియు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వం లో విలీనం చేసే అంశంపై నిర్ణయం తీసుకోవడం జరిగింది. అనంతరం ఈ ప్రక్రియను క్యాబినెట్ సబ్ కమిటీ పరిధిలోకి తెచ్చి విలీన ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా ప్రభుత్వం పరిగణిస్తోంది. ఆర్టీసీ విలీన అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ **మిగతా 8లో**



## వీణవంక ప్రభుత్వ అనుమతులు లేకుండా నిలువజేసిన ఇసుక డంపులు సీజ్

### ఎనిమిది మందిపై కేసు నమోదు:ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక జూన్ 13 (జనంసాక్షి)**

వీణవంక మానేరువాగు నుండి అక్రమంగా తరలించి నిలువచేసిన ఇసుక డంప్లను సీజ్ చేసి,అక్రమంగా నిలువచేసిన ఎనిమిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలంలోని కొండపాక గ్రామ మానేరువాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలించి గ్రామంలో నిలువ చేసిన 54 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపులను ఎస్తో పాటు బ్లూ కోట్ కానిస్టేబుల్ ఆంజనేయులు,వినీత్ లు వాటిని గుర్తించి వాటిని సీజ్ చేసి,అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన సల్పుల సమ్మయ్య,గిరి, నలగాసు శ్రీనివాస్,మేడదుల రాజు,నాగుల రాజుల తోపాటు ఎక్స్కవేటర్లతో ఇసుకను లిఫ్ట్ చేస్తున్న సల్పుల అశోక్,గాదె రాజేందర్ల పై కేసు నమోదు చేసి,నాగుల సదయ్య ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా మండలంలో ఎవరైనా ఏ గ్రామంలోనైనా అక్రమ ఇసుక నిలువలు చేస్తే వాటిని గుర్తించి సంబంధించిన వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని అంతేకాకుండా ఎవరైనా అక్రమ ఇసుక నిల్వ చేస్తే మాకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు అన్నారు.

### నిమ్స్ డైరెక్టర్‌గా ఎన్నికైన రాహుల్ దేవరాజ్‌కు హరికృష్ణ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు

**ఇల్లంతకుంట జూన్ 13(జనంసాక్షి )**



నిమ్స్ 19వ డైరెక్టర్‌గా ఎన్నికైన రాహుల్ దేవరాజ్‌ను సీపీస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘము ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుఅయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి శనివారం రోజున హైదరాబాద్ లో రాహుల్ దేవరాజ్ కు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ, రాహుల్ దేవరాజ్ నాయకత్వంలో నిమ్స్ వైద్య సేవలు మరింత విస్తరించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.నిమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక వైద్య సంస్థకు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం గొప్ప విషయం అని పేర్కొంటూ,ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపి బద్దం ఎల్లారెడ్డి మనవడైన రాహుల్ దేవరాజ్, ఆయన పదవీకాలంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాహుల్ దేవరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో హరికృష్ణ రెడ్డి తో పాటు రహీంఖాన్ పేట మాజీ సర్పంచ్ కౌటం రాములు పాల్గొన్నారు.

### బండి సంజయ్ చొరవతో దాచారం గ్రామ ప్రాథమిక

## పాఠశాలకు బోరు మంజూరు ?

### విద్యార్థుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**ఇల్లంతకుంట జూన్ 13(జనంసాక్షి )**

ఇల్లంతకుంట మండలం, దాచారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో పాఠశాలకు బోరు మంజూరు చేయగా, ఈరోజు బోరు వేయించడం జరిగింది .గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ బోరు మంజూరు చేయడం జరిగింది. దీని ద్వారా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇకపై తాగునీటి కొరత లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న గ్రామ ప్రజలు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### పెరిక సంఘం ఆర్థిక సహాయం..

**గోదావరిఖని, జనంసాక్షి :**

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన లగిశెట్టి స్పందన అమెరికా చికాగోలో మే 31న జరిగిన ప్రమాదంలో సుమారు 25 అడుగుల ఎత్తు నుంచి పడి తీవ్రంగా గాయపడి కోమాలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర ఆవేదనలో ఉంది.ఈ కష్ట సమయంలో పెద్దపల్లి జిల్లా పెరిక సంఘం ముందుకొచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పింది. అలాగే తక్షణ సాయంగా రూ.1,51,216 ఆర్థిక సహాయం అందజేసింది. స్పందన త్వరగా కోలుకోవాలని సంఘ నాయకులు ఆకాంక్షిస్తూ మరింత మంది దాతలు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యారాణి, గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా ఎస్పీ పై కేంద్రమంత్రి ఫైర్

**సిరిసిల్ల టౌన్ జూన్ 13 (జనంసాక్షి)**

సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి, గీతే పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. సిరిసిల్లలోని కుసుమరామయ్య ప్రభుత్వ పాఠశాలలో ప్రధానమంత్రి 12 సంవత్సరాల పాలనను పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో "మనబడి- మన బాధ్యత" కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి బండి సంజయ్ హాజరయ్యారు, ప్రోగ్రాం లో ఎస్పీ కనిపించకపోవడంతో బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. పూలకుండీని అందిస్తున్న డిఎస్పి తో బండి సంజయ్ ఎస్పి ఎందుకు రాలేదు.? నేను ఏమైనా కార్యకర్తను అనుకుంటుండా..? బిజెపి అంటే ఆయనకు ఎందుకంత కోపం, కేటీఆర్ అంటే ఇష్టమైతే ఆయన వెంట తిరగమని చెప్పండి, బి, ఆర్,ఎస్ పై ప్రేమ ఉంటే అందులో చేరమని చెప్పండి, అంటూ సిరిసిల్ల డిఎస్పి కి సూచించారు.

## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నేర్చుకోవడంలో గ్రామీణ విద్యార్థులు ముందుండాలి- డా.రఘు

మెట్‌పల్లి, జూన్ 13(జనం సాక్షి )




మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం కొంతమంది విద్యార్థులకే పరిమితమవుతోందని, అందుబాటులోకి వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని గ్రామీణ విద్యార్థులు టెక్నాలజీని నేర్చుకోవాలని డాక్టర్ రఘు సూచించారు రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు (టెక్ స్కిల్స్) కలిగిన వారికి విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. మెట్‌పల్లిలోని ఐక్యూ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నిర్వహించిన విద్యార్థుల సర్టిఫికేట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐక్యూ సీఈఓ యాసిన్, ఎండీ మహ్మద్ బిస్మిల్లా ఆధ్వర్యంలో మూడు జిల్లాలకు చెందిన గ్రామీణ విద్యార్థులకు రెండు నెలల పాటు టెక్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ ద్వారా అందించిన సర్టిఫికేట్లు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను పెంచుతాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆధునిక సాంకేతిక రంగాల్లో ముందుకు రావాలని, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, డిజిటల్ మీడియా వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. ఈ నైపుణ్యాలు ఆదాయ మార్గాలను సృష్టించడమే కాకుండా సమాజంలో గౌరవాన్ని కూడా తీసుకువస్తాయని పేర్కొన్నారు.కొత్త విషయాలు, కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడంలో ఎలాంటి రాజీ పడొద్దని విద్యార్థులకు సూచించారు. నైపుణ్యాలు కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు, జాబ్ ప్లేస్‌మెంట్ల విషయంలో తనవంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం మండల కేంద్రంలో స్థల సర్వే

చిగురుమామిడి జూన్13(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం కోసం చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం స్థలాలను అధికారులు సర్వే చేశారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా అప్ గ్రేడ్ చేస్తూ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రభుత్వం ఎంపిక చేయగా గతంలోనే రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ స్థల పరిశీలన సైతం చేశారు.ఉన్నత పాఠశాల ఆవరణతోపాటు తెలంగాణ క్రీడా ప్రాంగణం స్థలాన్ని పూర్తి స్థాయిలో అధికారులు సర్వే నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ దాదాపు 30కోట్ల ఖర్చుతో ఆధునీకరిస్తూ అదునాతన విద్యా పరికరాలు,అదనపు తరగతి గదులు, స్విమ్మింగ్ పూల్, క్రీడా






సామాగ్రి, ప్రత్యేక అధ్యాపకులతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పడే విధంగా ఏర్పాటు చేస్తారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం పట్ల ప్రజా ప్రతినిధులు,మండల ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని,మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్,గ్రామస్తులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,బెజ్జంకి అంజయ్య, పాఠశాల పీడీ సమ్మయ్య,సర్వేయర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న వెటర్నరీ డాక్టర్ కి ఘన సన్మానం

**ఉమ్మడి మేడిపల్లి,జూన్ 13 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలో ఇటీవల జరిగిన బదిలీల కార్యక్రమంలో సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్తున్న వెటర్నరీ డాక్టర్ వెన్నెల ను ఘనంగా మన్నెగూడెం గ్రామస్తులు, సర్పంచ్ లు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సన్మానించారు. నాయకులు రైతులు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా మన్నెగూడెం గ్రామ పశుపోషకులకు అంకితభావంతో సేవలందించిన డా. వెన్నెల సేవలు చిరస్మరణీయమని, తన విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, ప్రజల పట్ల కనబరిచిన బాధ్యతాభావం ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు దక్కాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.అదేవిధంగా మన్నెగూడెం వెటర్నరీ ఆసుపత్రికి అదనపు బాధ్యతలు స్వీకరించిన డా. బద్దం రాజేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, రైతులు, పశుపోషకుల సంక్షేమమే లక్ష్యంగా మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ ఆసుపత్రి ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ళాలని,సేవ చేసే వ్యక్తులు మారవచ్చు ప్రజాసేవ అనే బాధ్యత ఎప్పటికీ కొనసాగుతుందని, మన్నెగూడెం ప్రజలకు ఉత్తమ పశువైద్య సేవలు అందాలని, గ్రామ అభివృద్ధిలో వెటర్నరీ శాఖ మరింత కీలక పాత్ర పోషించాలని నాయకులు సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎన్నారై అడ్వైజరీ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పుల్లురి ఉమరణి - దేవయ్య, ఉపాధ్యక్షులు సుప్రియ - హరీష్ రెడ్డి, మన్నెగూడెం సర్పంచ్ నివేదిత - మనోజ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి అండగానిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్సకు అర్బన్ ఎమ్మెల్యే ఎల్వోసీ అందజేత

నిజామాబాద్ అర్బన్ జూన్ 13: జనం సాక్షి

ఇందూరు: పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, అవసరమైన వారికి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని గౌతం నగర్ కు చెందిన హేమగ్న మూత్ర పిండాల వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రూ.2.40 లక్షల ఎల్వోసీ అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# అమావాస్యపై అపోహలు వీడాలి.. విద్య అనే వెలుగుకు శ్రీకారం చుట్టాలి

గ్రామీణ ప్రాంతాల్లో కొందరు తల్లిదండ్రులు సంప్రదాయ నమ్మకాలతో ఆలోచిస్తున్నప్పటికీ, మరికొందరు విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పిల్లలను పాఠశాలలకు పంపేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించి మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని మేధావులు సూచిస్తున్నారు.

"అమావాస్య రోజు కాదు.. విద్యార్థుల భవిష్యత్తు రోజు"

పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది విద్య. అలాంటి విద్యా సంవత్సర ప్రారంభ రోజున అపోహలకు చోటివ్వకుండా, జ్ఞానం అనే వెలుగువైపు అడుగులు వేయించాలని పలువురు సూచిస్తున్నారు. చీకటిని కాదు, వెలుగును ఆహ్వానించే అమావాస్య రోజునే విద్య అనే మహా దీపాన్ని వెలిగించాలని విద్యావేత్తలు పిలుపునిస్తున్నారు.

"విద్యార్థుల భవిష్యత్తు దిశానిర్దేశం చేసేది తరగతి గది నాలుగు గోడలే వారి జీవిత గమ్యాన్ని నిర్దేశించేది పాఠశాలే" అమావాస్యపై అపోహలతో ఒక రోజు విద్యను దూరం చేయడం కంటే, విద్య అనే వెలుగును వారి జీవితాల్లో నింపడం ఎంతో ముఖ్యం. కావున




ఎలాంటి సందేహాలు, అపోహలకు తావివ్వకుండా పిల్లలను పాఠశాలలకు పంపి వారి భవిష్యత్తును కాపాడుదాం. విద్యార్థుల కలలకు బలమైన పునాది వేసేది పాఠశాలే అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది."అమావాస్య చీకటి కాదు.. కొత్త వెలుగుల ఆరంభం. విద్యే భవిష్యత్తుకు వెలుగు" అనే సందేశంతో సోమవారం విద్యార్థులు ఆనందంగా, ఉత్సాహంగా పాఠశాలల్లో అడుగుపెట్టాలని విద్యావేత్తలు ఆకాంక్షిస్తున్నారు.

ప్రత్యేక కథనం

జనం సాక్షి నవీన్ రెడ్డి

# తెలంగాణ 'యు అండ్ మీ'సాహిత్య అకాడమీ సౌజన్యంతో నిర్వహిస్తున్న కవి సమ్మేళనానికి కలువల రాజేశ్వర్ రెడ్డికి ఆహ్వానం..

చిగురుమామిడి జూన్ 13(జనంసాక్షి): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని గాగిరెడ్డిపల్లె గ్రామ వాస్తవ్యుడు,ప్రముఖ కవి రచయిత గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డి కి యు అండ్ మీ,తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో హైదరాబాద్ వేదికగా నిర్వహించబడుతున్న 26న సమన్వయ,నిర్వహణ కర్తలు డాక్టర్:-వీరెందర్,జయ ప్రకాశ్ లు సమ్మేళనానికి ఆహ్వానం అందించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సన్నిల్ల కవిత,వెంకటేశ్,ఉప సర్పంచ్ వడ్లకొండ నరేందర్ రెడ్డి,కార్యదర్శి సంపత్,వార్డు సభ్యులు బొమ్మగాని వెంకటేశ్,మందశ్రీనివాస్,కూన సురేశ్,అన్నవేని శ్రీనివాస్,గట్టు సంపత్,చెన్నవేని సతీశ్,దారవేని సమ్మయ్య,రెడ్డి సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి రాజిరెడ్డి,అన్నాడి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపిటీసీ సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,దారవేని మొండయ్య, రాంగోపాల్ రెడ్డి,సువర్ణ చారి,నాయకులు నరాల రాజయ్య,కలువల రాజేశ్వర్ రెడ్డి,కలువల సంపత్ రెడ్డి,అన్నాడి మల్లిఖార్జున్ రెడ్డి,గట్టు ప్రశాంత్,సింగిరెడ్డి మధుసుదన్ రెడ్డి,బొమ్మగాని మధు,గట్టు శ్రీనివాస్,జెల్ల కుమార్,దేవునూరి రాజ్ కుమార్,గందె రమేశ్,బత్తిని రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటు చోరీ తోపాటు సీట్ చోరీ కూడా చేస్తున్న బిజెపి ప్రభుత్వం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13: జనంసాక్షి**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణను జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. మీనాక్షి నటరాజన్ పైన తెలంగాణలో ఎలాంటి కేసులు లేవు కోర్టు నుండి ఇప్పటి వరకు ఎలాంటి నోటీసు కూడా వారికి అందలేదు ఎవరో ఇచ్చిన లెటర్ ఆధారంగా స్క్రూటినీ పేరుతో మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించడం సరైనది కాదు. మీనాక్షి నటరాజన్ పూర్తిగా గాందేయవాదంతో నడిచే వ్యక్తి. మేము గాంధీ ని చూడలేదు కానీ మేము చూసిన గాంధీతత్వం మొత్తం మీనాక్షి నటరాజ్ లో ఉంది. ఆమె తిన్న ప్లేటును ఆమెని కడుక్కుంటుంది. ఆమె టీ గ్లాసులు ఆమెనే డస్ట్ బిన్ లో వేస్తుంది. ఆమె యొక్క దుస్తులను కూడా వారే ఉతుక్కుంటారు. ఎప్పుడు కూడా ఐరన్ చేసిన బట్టలు వేసుకోలేదు. మీనాక్షి నటరాజన్ వ్యక్తిగతంగా ఎవరి గురించి కూడా మాట్లడే వ్యక్తి కాదు.ఆమె ఎల్లప్పుడూ పాలసీల విషయంపైనే మాట్లాడుతుంది. గతంలో ఇందిరా గాంధీ ఉన్నప్పుడు బిజెపికి వాజ్పేయి ,అద్వాని రెండే సీట్లు ఉండేవి మేము అనుకుంటే బీజేపీకి ఆ రెండు సీట్లు కూడా రాకుండా చేసి బిజెపిని శూన్యం చేసే వాళ్ళము. కానీ ఆ రోజు కాంగ్రెస్ పార్టీ పాలనలో తప్పొప్పులు చెప్పడానికి ప్రతిపక్షం ఉండాలనే ఆలోచనతో ఇందిరా గాంధీ బిజెపికి రెండు సీట్లలో సహరించడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం రాజ్యసభలో బిజెపికి ప్రతిపక్షంగా మీనాక్షి నటరాజ్యం ఉంటే ఆమె వ్యక్తిగతంగా మాట్లాడకుండా బీజేపీ చేసే పాలనలో తప్పులకు పరిష్కారాన్ని బీజేపీ కి తెలిపే విధంగా ఉండేవారు.బిజెపి అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ దాఖలను స్క్రూటినీ పేరుతో తొలగించడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. నిజంగా వారు రాజ్యసభ సీటు కావాలని ఎ రోజు కోరుకోలేదు. కానీ రాహుల్ గాంధీ మీనాక్షి నటరాజన్ అటువంటి గాంధేయవాది రాజ్యసభలో ఉంటే బీజేపీ కి సలహాలు ఇస్తూనే కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండేవారు అని పెట్టడం జరిగింది. వారు గతంలో మధ్యప్రదేశ్ ఎంపీ గా చేయడం జరిగింది. దాని ద్వారా వారికి వచ్చే పెన్షన్ తో జీవనం గడుపుతున్నారు. వారు ఎక్కడికి వెళ్ళినా ట్రైన్లో వెళ్తారు ఎప్పుడూ కూడా ఇతరుల డబ్బుకు ఆశించారు. మాకు మధ్యప్రదేశ్ లో 62 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయి. రాజ్యసభ సీటు గెలవడనికి 58 స్తనాలు అవసరం, అయిన మాకు 4 స్థానాలు ఎక్కువ ఉన్నాయి.అక్కడ మేము గెలుస్తున్నామని పథకం ప్రకారం తీసివేయడం జరిగింది. దీనిని దేశ ప్రజలు గమనిస్తున్నారు.రాబోయే రోజుల్లో బీజేపీకి బుద్ధి చెప్తారు. దీనికి మీరు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.2029 లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారు. బీజేపీ చేస్తున్న కుట్రలను జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగ్ కండిస్తుంది.అదేవిధంగా జిల్లాలో బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఉంది అని రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు టవతీబితిశ్రీతిళివతీ యాప్ తొలగించాలని రైతులను రెచ్చగొడుతున్నారు. కానీ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదు. ఈ ఖరీఫ్ పంటకు సుమారు 80,840 వేల మెట్రిక్ టన్నుల యూరియ అవసరం ఉండగా కేంద్రం నుండి వచ్చింది కేవలం 38 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. దానిని మేము 15 వేల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రైతులకు అందజేశాము. కేంద్రం ఏ విధంగా మాకు దశలవారీగా యూరియా పంపిస్తుందో అదే విధంగా దశలవారీగా రైతులకు అందిస్తున్నాము కేంద్రం ఒకేసారి ఈ పంటకు కావలసిన పూర్తి యూరియాను అందిస్తే మేము రైతులకు కూడా పూర్తి యూరియాను అందిస్తాము. జిల్లాలో ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులకు ఎకరం ఉన్నవారికి రెండు సంచులు ఒకే సారి ఇవ్వడం జరుగుతుంది.మూడు ఎకరాలు ఉన్నవారికి రెండు దశలలో ఇస్తున్నాము. ఐదు ఎకరాలు ఉన్నవారికి మూడు దశలలో మొదటి దశలో 40%, రెండవ దశలో 30%, మూడవ దశలో 30% ఇవ్వడం జరుగుతుంది.ఐదు ఎకరాల పైన ఉన్న రైతులకు నాలుగు దశలలో యూరియా అందించడం జరుగుతుంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. జిల్లాలో ఇంకా వరి నాట్లు ప్రారంభ దశలో ఉన్నాయి ఇప్పుడు పంటకు కావలసిన మొదటి దశ యూరియాను ఇప్పటికే అందించడం జరిగింది. దీని ద్వారా ఎక్కడ కూడా యూరియా దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం పగడ్బందీగా ప్రాణాలిక రూపొందించింది. రైతులకు అప్ అర్థం కాకుంటే ప్రతి విలేజ్ లో గ్రామ పంచాయతీలో వ్యవసాయ అధికారులు ంఇూ లు.. రైతుకు ఏవిధంగా యాప్ ఉపయోగించాలో వారు చెప్తున్నారు. మండల స్థాయిలో ఏవో ఉంటున్నారు. యూరియా అధికంగా వాడడం ద్వారా క్యాన్సర్ తో పాటు ఇతర రోగాలు వస్తుండడంతో వాటిని నివారించడానికి యూరియా వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించే విధంగా రైతును ప్రోత్సహిస్తున్నాము. . సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటకు ప్రస్తుతం మార్కెట్లో అధిక డిమాండ్ ఉంది భూములు కూడా సారవంతం అవుతుంది దీనిని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సేంద్రియ ఎరువు ద్వారా పండించిన రైతులు పంటలు పండించి అధిక లాభాలు పొందాలని ఆశిస్తున్నాము. యూరియా అధిక వాడకం ద్వారా పండించే పంటలు తినడం ద్వారా వచ్చే రోగాలను అరికట్టడానికి సేంద్రీయ ఎరువుల పంటలను తినాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. జిల్లా రైతులు యూరియా సరఫరా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ఖరీఫ్ పంటకు కావలసిన యూరియా అందుబాటులో ఉంది.

# షబ్బీర్ అలీ పేరుతో ప్రచారంలో ఉన్న ఫేక్ వాయిస్ రికార్డింగ్‌లపై సమగ్ర విచారణ జరపాలి

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 13 (జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేరుతో సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లు, వాట్సాప్ గ్రూపులు కొన్ని మీడియా సంస్థల్లో ప్రసారం అవుతున్న ఫేక్ వాయిస్ రికార్డింగ్‌లపై సమగ్ర విచారణ జరిపి, వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు రూపంలో కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు జిల్లా ఎస్పీ, డీఎస్పీ, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలకు ఫిర్యాదు సమర్పించారు. ఫిర్యాదులో నాయకులు మాట్లాడుతూ, ఇటీవల కొన్ని వాయిస్ రికార్డింగ్‌లను షబ్బీర్ అలీ గారికి సంబంధించినవిగా ప్రచారం చేస్తూ ఆయన వ్యక్తిగత, సామాజిక మరియు రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్రపూరితంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆడియోలను ఎడిట్ చేయడం, మార్ఫింగ్ చేయడం లేదా కృత్రిమ మేధస్సు ద్వారా వాయిస్‌లను సృష్టించడం సాధ్యమవుతున్న నేపథ్యంలో, సంబంధిత ఆడియోల ప్రామాణికతను శాస్త్రీయంగా నిర్ధారించాలని వారు డిమాండ్ చేశారు. సోషల్ మీడియా, యూట్యూబ్, వాట్సాప్ తదితర మాధ్యమాల్లో ప్రసారం అవుతున్న ఆడియోల మూలాలను గుర్తించి, అసలు ఫైళ్లను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించాలని కోరారు. అలాగే తప్పుడు, కల్పిత లేదా మార్ఫింగ్ చేసిన ఆడియోలను తయారు చేసి ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆడియోల ప్రామాణికత నిర్ధారణ కాకముందే వాటిని పదేపదే ప్రసారం చేసి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్న మీడియా సంస్థలు, సోషల్ మీడియా నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ జరపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత అనుమానాస్పద ఆడియోలను నిరాధార ప్రచారంగా ప్రసారం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
అదేవిధంగా ఈ వ్యవహారంలో కుట్ర, పరువు నష్టం, ప్రజలను తప్పుదోవ పట్టించడం లేదా సామాజిక ఉద్రిక్తతలు సృష్టించే ఉద్దేశం ఉందా అనే కోణంలో కూడా సమగ్ర దర్యాప్తు జరిపి, దోషులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గూడెం శ్రీనివాస్ రెడ్డి, పాత రాజు,పండ్ల రాజు, గుడుగుల శ్రీనివాస్, రాజా గౌడ్,చాట్ల రాజేశ్వర్, భూమని బాలరాజు, ఇప్ప శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, సలీం, మీసాల రమేష్, తదితరులు ఉన్నారు.

# సిరికొండ మోడల్ స్కూల్‌లో అతిథి ఉపాధ్యాయుల నియామకం

## బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో ఖాళీలు ?

## అర్హుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



**సిరికొండ, జూన్ 13 (జనంసాక్షి):**
సిరికొండ పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలలో బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో అతిథి ఉపాధ్యాయుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతో పాటు బీఈడ్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన వారికి గంటకు రూ.182 చొప్పున, నెలకు గరిష్ఠంగా రూ.18,200 వరకు వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 17వ తేదీలోపు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అర్హతలు, ఎంపిక విధానం తదితర పూర్తి వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరింది.

# ట్రిపుల్ ఐటి కి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య




**సిరికొండ జూన్ 13(జనం సాక్షి ):**
రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఖీఉజఋ), ట్రిపుల్ ఐటి (ఎఎమ్) బాసరకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని కె. శ్రీనిధి ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పదవ తరగతిలో 576 మార్కులు సాధించి సత్యశోధక్ పాఠశాల టాపర్ గా నిలిచిన కె. శ్రీనిధి నిన్న విడుదల చేసిన రెండవ విడుత చిల్డ్రన్ అఫ్ ఆర్మీడ్ పర్సనల్ జాబితాలో ట్రిపుల్ ఐటి కి ఎంపిక కావడం వలన పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థిని శ్రీనిధి ని ప్రిన్సిపాల్ నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ ఉన్నత విద్యలో ఉత్తమ లక్ష్యాన్ని నిర్దేశంచుకొని క్రమశిక్షణ, పట్టుదలతో సాధించుటకు కృషి చేయాలన్నారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు గీత సంజీవ్ పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని టాస్క్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రన్‌వే మీట్-అప్ విజయవంతం

**మంథని, (జనంసాక్షి) :**
తెలంగాణలో యువతకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో టాస్క్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, మంథని ఆధ్వర్యంలో "రన్‌వే మీట్–అప్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై యువతకు కృత్రిమ మేధస్సు సృజనాత్మక సాంకేతిక రంగాలలో ఉన్న అపార అవకాశాలను వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మస్కుల సాయేందర్ రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ శ్రావంతి రమేష్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని యువత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రన్‌వే కమ్యూనిటీ బిల్డర్ అరవింద్ పాల్గొని రన్‌వే ప్లాట్‌ఫామ్ ద్వారా వీడియో క్రియేషన్, జనరేటివ్, డిజిటల్ కంటెంట్ తయారీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రన్‌వే టూల్స్‌ను ఉపయోగించి తక్కువ సమయంలో అధిక నాణ్యత కలిగిన కంటెంట్‌ను ఎలా రూపొందించవచ్చో ప్రత్యక్షంగా ప్రదర్శించారు. టాస్క్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ పనకంటి రాకేష్ మాట్లాడుతూ మంథని ప్రాంత యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్య శిక్షణను అందించేందుకు టాస్క్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రాఫిక్ డిజైన్, మోషన్ గ్రాఫిక్స్, వీడియో ఎడిటింగ్, రోటో & పెయింట్, డేటా సెంటర్ టెక్నాలజీస్ వంటి కోర్సులు ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ, ఏవీజీసి ఎస్ఆర్, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, శిక్షణార్థులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని రన్‌వే ఏఐ టెక్నాలజీలపై ఆసక్తి కనబరిచారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తా..!

## ఆర్జి త్రీ జి ఎం మధుసూదన్.



**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతుగా సింగరేణి సంస్థపరంగా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్ తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు మంత్రి శ్రీధర్ బాబును కోరగా ఆయన ఆర్ జి త్రీ జీఎం కు కలవాల్సిందిగా దామోదర్ కు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జీఎం కు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఈవో కొసనకాంతరెడ్డి ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనుల కొరకై ఆర్ జి త్రీ జి యం కు వినతి పత్రాన్ని అందజేశారు. భక్తుల సౌకర్యం షెడ్డు నిర్మించాలని, ప్రాంగణం ముందుగా భూమిని చదును చేసేందుకు సహకరించాలని అలాగే ఆలయ ప్రాంగణంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. వారి వెంట డైరెక్టర్లు తీగల రాజయ్య , బూస శ్రీనివాస్, బొజ్జ సతీష్ కొంతం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా "స్వచ్ఛ పాఠశాల "




**తిమ్మాపూర్, జూన్ 13 (జనంసాక్షి) :**
ప్రధాని మోదీ 12 సంవత్సరాల పాలన విజయవంతంగా పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం రోజున తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలను, తరగతి గదులను బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వయంగా శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించి విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల స్వచ్ఛ పాఠశాల ప్రోగ్రాం ఇన్చార్జి రంగు భాస్కరాచారి , మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ లు నలగోండ జడ్పీ స్కూల్లో స్థానిక బిజెపి శ్రేణులు చేపట్టిన స్వచ్ఛ పాఠశాల ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదియాలనే సంకల్పంతో స్వచ్ఛ పాఠశాల ప్రోగ్రాంకు శ్రీకారం చుట్టారని తెలిపారు. మండల వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



### మంథని న్యూస్ 03 మరణించినా జీవించేలా..

# సమాజ హితం కోసం ‘శరీర దానం

### లయన్స్ క్లబ్ మంథని అధ్యక్షులు మేడగోని వెంకటేష్ గౌడ్, బోడకుంటి జ్యోతిల మహోన్నత నిర్ణయం

మంథని, (జనంసాక్షి) :

మరణం తర్వాత కూడా మరో నలుగురి ప్రాణాలను నిలబెట్టేందుకు,వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా తమ శరీరాలను దానం చేసేందుకు ఇద్దరు మానవతావాదులు ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని అధ్యక్షులు మేడగోని వెంకటేష్ గౌడ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని మరణానంతర శరీర దాన పత్రాలపై సంతకం చేశారు. సమాజ శ్రేయస్సు కోరి ఆయన తీసుకున్న ఈ నిర్ణయం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఆయనతో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో బోడకుంటి జ్యోతి సైతం స్పందించి, తన మరణానంతర శరీర దాన పత్రాలపై సంతకం చేసి తన ఉదారతను చాటుకున్నారు.జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా,సమాజానికి ఉపయోగపడేలా ఇలాంటి మహోన్నత నిర్ణయం తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు వెల్ది ఆనంతరాములు మాట్లాడుతూ.. సమాజంలో అవయవ దానం,శరీర దానం పట్ల ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరణించిన తర్వాత మట్టిలో కలిసిపోయే దేహాన్ని,వైద్య పరిశోధనల కోసం దానం చేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు.సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత మాట్లాడుతూ.. మహిళలు కూడా ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ చైతన్యవంతమైన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి,లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్,లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులు బుద్దార్తి సతీష్ కుమార్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడగోని రాజమోగిలి గౌడ్,కార్యదర్శి నల్లవల్లి శంకర్,శరీర దాతలు మేడగోని వెంకటేష్ గౌడ్, బోడకుంటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు.

### జాడలేని మక్కల పైసలు..!

# పట్టించుకోని అధికారులు..!

### చిగురుమామిడి రైతుల ఆవేదన - నెలలు గడిచినా ఖాతాల్లో జమ కాని చెల్లింపులు..

**చిగురుమామిడి జూన్ 13(జనంసాక్షి):**
చిగురుమామిడి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలను విక్రయించిన రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటను అమ్మి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ తమ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని రైతులు వాపోతున్నారు.

కొనుగోలు కేంద్రాలకు మొక్కజొన్నలను తీసుకువచ్చి తూకం వేయించి అప్పగించిన రైతులు,చెల్లింపుల కోసం ఎదురు చూస్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వ్యవసాయ ఖర్చులు,అప్పులు,కుటుంబ అవసరాల కోసం ఈ డబ్బులపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైతులు పలుమార్లు అధికారులను,కొనుగోలు కేంద్ర నిర్వాహకులను సంప్రదించినప్పటికీ సరైన సమాధానం లభించడం లేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు డీసీఎంఎస్ కేంద్ర నిర్వాహకులు మాత్రం “కొనుగోలు వరకు మాత్రమే మా బాధ్యత, చెల్లింపుల విషయంపై మాకు సమాచారం లేదు”అని చెబుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించి, పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మార్కెట్ యార్డ్ అధికారులు,డీసీఎంఎస్ సిబ్బంది మరియు ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి:సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గణేష్



**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో శనివారం మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ హాజరై వారు మాట్లాడుతూ.... అనేక సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వీరందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే కేంద్ర ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా గ్యాస్ గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు మరియు నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో కార్మిక కుటుంబాలపై తీవ్రమైన బారాలు పడుతున్నారని అన్నారు.ఈ మాసంలో జరిగే దిశల వారి ఉద్యమాలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య,రాజేష్, పోచమ్మ,సుక్కమ్మ,భాగ్య, తదితరులు పాల్గొన్నారు.



## రాత్రి అక్రమ మట్టి తరలింపు

**ముస్తాబాద్ జూన్ 13 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోతుగల్ గ్రామంలో రాత్రి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి ట్రాక్టర్ ద్వారా మట్టి మాఫియా, బకాసుర్లు, రాత్రి వేళలో కొనసాగిస్తున్నారు. ప్రభుత్వానికి గండి కొడుతున్న మట్టి మాఫియా. ప్రభుత్వ అధికారులు చూచి చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు అంటున్నారు.

## రక్తం ఇచ్చి ప్రాణం పోయడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదు



**- అత్యవసర పరిస్థితుల్లో 12 రోజుల పాపా కి 35 వ సారి రక్తదానం**

**సుల్తానాబాద్,జూన్ 13(జనంసాక్షి) :**
మండలం లోని సుద్దాల గ్రామానికి చెందిన రాహుల్ వల్లకు 12 రోజుల పాపా కరీంనగర్ లోని స్టార్ పిల్లల ఆసుపత్రి లో ఉండటంతో అత్యవసరం గా బి ప్లస్ బ్లడ్ అవసరం కాగా, గాలిపెల్లి కుమార్ ద్వారా సమాచారం తెలుసుకున్న సుల్తానాబాద్ గాంధీ నగర్ వాసి బిజెపి జిల్లా కోశాధికారి యువ సంకల్ప ఫౌడేషన్ ఉపాధ్యక్షుడు కామనీ రాజేంద్రప్రసాద్ కి తెలుపగా వెంటనే అతనే నేరుగా సుల్తానాబాద్ నుండి కరీంనగర్ వెల్లి కరీంనగర్ లోని బ్లడ్ బ్యాంకు లో బి ప్లస్ 35 వ సారి రక్తదానం చేసి పెషేంట్ కుటుంబానికి అండగా నిలిచారు.రక్త దానం చేసిన రాజేంద్రప్రసాద్ ని యువ సంకల్ప ఫౌశేడేషన్ ప్రెసిడెంట్ తుమ్మ రాజు కుమార్ అభినందించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పిట్లం జూన్ 13(జనం సాక్షి)**
పిట్లం మండల పరిధిలోని చిన్న కొడపుగల్ గ్రామ శివారులో నర్మల కుంట సమీపంలో వేప చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం పిట్లం మండలం టిక్యా నాయక్ తాండ కు చెందిన మెగావత్ శ్రీకాంత్ (27) తండ్రి లక్ష్మణ్ తన కుటుంబంతో సహా హైదరాబాదులోని హఫీజ్ పేట నందు ఆటో డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. తేదీ 10 నాడు సాయంత్రం 07.30 గంటలకు ఫోన్ చేయగా ఆల్విన్ ఎక్స్ రోడ్లో ఉన్నాను వస్తున్నాను అని చెప్పినాడు మళ్లీ రాత్రి పది గంటలకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో హైదరాబాద్ చుట్టుపక్కల అంత వెతికిన దొరకకపోవడంతో శనివారం రోజున చిన్న కొడపుగల్ గ్రామ శివారులో గల సిటీ ప్యాలెస్ పక్కన అతని ఆటో అక్కడ ఉండగా దాని సమీపంలో నర్మల కుంట మధ్యలో గల అటవీ భూమిలో వేప చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది అని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. మెగావత్ శ్రీకాంత్ కు ఇదివరకే హైదరాబాద్ నారాయణగూడ పోలీస్ స్టేషన్లో పోక్స్ కేసు ఉన్నట్లు తెలిపారు. మృతుని తండ్రి మెగావత్ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఆంజనేయులు తెలిపారు.

## పెద్దపల్లి టౌన్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ కె నరేష్



**పెద్దపల్లి,జూన్ 13(జనంసాక్షి) :**
పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ కె .నరేష్. 2014 లో పోలీస్ శాఖలో ఉద్యోగం పొంది సిరిసిల్ల జిల్లా, మంచిర్యాల జిల్లా, లలో పలు పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి ఉన్నత అధికారుల చేత ప్రశంస పత్రాలు అందుకున్నారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో బదిలీలో భాగంగా ఇంతకుముందు పెద్దపల్లి టౌన్ ఎస్ఐ గా విధులు నిర్వహించిన లక్ష్మణరావు కు డి ఎస్ బి కి బదిలీ కాగా పెద్దపల్లి టౌన్ ఎస్ఐ గా నరేష్ నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా ఉండాలని, ప్రజలు నేరుగా తమ వద్దకి వచ్చి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. చట్టానికి విరుద్ధంగా మెదిలిన వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని తెలిపారు. పోలీస్ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటదని పట్టణ ప్రజలు,ఎవరైనా మీ ఏరియాలో అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## సమిష్టి కృషితోనే సమ్మె విజయం

### -యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి

**పెద్దపల్లి,జూన్ 13(జనంసాక్షి) :**
మార్బుల్,టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ కార్యక్రమం 5వ రోజుకు చేరుకుంది.జూన్ 10న ప్రారంభమై జూన్ 20 వరకు కొనసాగనున్న ఈ బంద్‌ను యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి నేతృత్వంలో అత్యంత ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం శాంతినగర్, బంధంపల్లి,గొల్లపల్లి, రాఘవాపూర్, గౌరెడ్డిపేట,ముత్తారం, హనుమంతునిపేట,చీకురాయి గ్రామాల్లో పర్యటించిన రవి,బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్‌ను విజయవంతం చేస్తున్న మేస్త్రీలందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో రాబోయే మరో ఆరు రోజుల పాటు అందరూ సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమల్, మధు,రవీందర్ రావు,శంకర్,రమేష్,మనీష్,లోకేష్,రాజేష్‌లతో పాటు ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# 12 సంవత్సరాల సుపరిపాలనకు ప్రతీక ప్రధాని మోడీ

○ దేశాభివృద్ధికి అద్భుతమైన నాయకత్వం.. ○ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ..



**గోదావరిఖని, జనంసాక్షి:**
దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన దూరదృష్టి గల నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ కొనియాడారు. గత 12 సంవత్సరాలుగా మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై తన ప్రత్యేక గుర్తింపును మరింత బలోపేతం చేసుకుందని ఆయన పేర్కొన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన శివాజీ, మోడీ పాలనలో మౌలిక వసతులు, డిజిటల్ సేవలు, సంక్షేమ పథకాలు, జాతీయ భద్రత వంటి అనేక రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. గత దశాబ్దంలో భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదిగిందని, డిజిటల్ చెల్లింపులు, మౌలిక సదుపాయాల విస్తరణ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను కేంద్ర ప్రభుత్వం ప్రధాన విజయాలుగా ప్రస్తావిస్తోందని ఆయన తెలిపారు. "సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం" అనే లక్ష్యాలతో ప్రధాని మోడీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని, సాధారణ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చారని శివాజీ అన్నారు. రాష్ట్రానికి కూడా కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించిందని పేర్కొన్నారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా ఆరోగ్య హామీలు, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ఆశించిన స్థాయిలో పనిచేయలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల విజయవంతమైన పాలనను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేసిన శివాజీ, "వికసిత్ భారత్" లక్ష్య సాధనలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సోమారపు లావణ్య, జక్కుల నరహరి, పిడుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖనిలో సింగరేణి సీఎండీని కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి సంస్థ సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎండీకి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భేటీ సందర్భంగా రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలతో పాటు సింగరేణి కార్మికుల సంక్షేమం, గని ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే సీఎండీతో చర్చించారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన సంక్షేమ సౌకర్యాలు కల్పించడంతో పాటు సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి పెంపు, గని ప్రాంతాల అభ్యున్నతికి చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నారు. రామగుండం ప్రాంత అభివృద్ధికి సింగరేణి సంస్థ సహకారం మరింత అవసరమని ఎమ్మెల్యే పేర్కొనగా, ప్రజా సంక్షేమం, కార్మికుల సంక్షేమానికి సంస్థ కట్టుబడి ఉంటుందని సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.




## సీఐని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ముస్తాబాద్ జూన్ 13 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి రూరల్ సిఐ నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, వార్డు మిరుదొడ్డి భాను,సభ్యులు రంజాన్ నరేష్, అరుట్ల మహేష్, భాను, ఉచ్చిడీ బాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇస్రో'ను సందర్శించిన ఖని విద్యార్థి రిశ్విక్..

**అంతర్గాం, జనంసాక్షి :**
అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ ఇస్కాన్ నిర్వహించిన ప్రపంచ స్థాయి 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్'లో విశేష ప్రతిభ కనబరిచిన స్థానిక తిలక్ నగర్ కు చెందిన రాకం శ్వేత-కిరణ్ దంపతుల కుమారుడు, స్థానిక కృష్ణవేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రిశ్విక్ ఇస్రో సందర్శనకు ఎంపికై శుక్రవారం కర్ణాటక బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను సందర్శించాడు. ఈ సందర్భంగా శేషాద్రిపురంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ టాపర్స్ అవార్డ్ సెరెమనీలో తన తల్లిదండ్రులు, తమ్ముడు అయాన్ష్ తో కలిసి పాల్గొన్న రిశ్విక్ ను కార్యక్రమ ముఖ్య అతిథి, ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ నేషనల్ టాపర్ మెడల్ తో పాటు మెమెంటోను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రిశ్విక్ మాట్లాడుతూ తనను ఇస్రో సందర్శనకు ఎంపిక చేసిన ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపాడు. ఇస్రోలో శాస్త్రవేత్తలు అంతరిక్ష పరిశోధనలు, రాకెట్ ప్రయోగాలు, ఉపగ్రహాల నిర్మాణం తదితర అంశాలపై విలువైన సమాచారాన్ని అందించారని పేర్కొన్నాడు. ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ సోమనాథ్‌ను ప్రత్యక్షంగా కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపాడు. ఇస్రో సందర్శనకు తనను ప్రోత్సహించిన కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, క్యాంపస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తన తల్లిదండ్రులకు రిశ్విక్ కృతజ్ఞతలు తెలిపాడు.



## ఉచిత ఫోటో వర్క్ షాప్ పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, టిపిఐఎన్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒకరోజు ఉచిత ఫోటో వర్క్‌షాప్ పోస్టర్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం అడ్డగుంటపల్లిలోని బ్యాంకెట్ హాల్‌లో జరిగే వర్క్‌షాప్‌ను ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు, పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



## పదోన్నతి పొంది 11 ఇంక్లైన్ గని మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న..

○ మ్యాథ్యూస్ జాన్సన్‌కు 2 ఇంక్లైన్ గని ఉద్యోగుల ఘన సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఆర్జీ-1 గోదావరిఖని రెండవ ఇంక్లైన్ గనిలో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది 11 ఇంక్లైన్ గని మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న మ్యాథ్యూస్ జాన్సన్‌కు శనివారం రెండవ గని వద్ద ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గని ఉద్యోగులు, అధికారులు కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి ఆయనను ఆత్మీయంగా సత్కరించారు. పి. రవి (హెడ్ ఓవర్‌మన్), వర్క్ ఇన్‌స్పెక్టర్ మైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యాక్టింగ్ మేనేజర్ దొంత వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వహించిన కాలంలో మ్యాథ్యూస్ జాన్సన్ గని భద్రత, ఉత్పత్తి పెంపు, కార్మిక సంక్షేమం కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగులు, అధికారులు, కార్మికులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సమర్థవంతమైన పరిపాలన అందించారని ప్రశంసించారు. పదోన్నతి పొంది మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరిస్తుండటం గర్వకారణమని పేర్కొంటూ, ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన మ్యాథ్యూస్ జాన్సన్ తన సేవలను గుర్తించి ఘనంగా సత్కరించిన ఉద్యోగులు, అధికారులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. తన విధి నిర్వహణలో అందరి సహకారం ఎంతో దోహదపడిందని, భవిష్యత్తులో కూడా సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు రంగు శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, బీసీ సంఘం నాయకులు వెంకటరెడ్డి, ఓవర్‌మెన్లు సత్యనారాయణ, మధుబాబు, అన్వేష్, శివసాయి, నవీన్, సెక్షన్ ఇన్‌చార్జ్ ఎస్.కె. సల్మాన్ ఖాన్, ఫిట్ ఇంజనీర్ కోల మల్లేశం, అండర్ మేనేజర్ శ్రీకాంత్, గంగారపు లింగమూర్తి, సురేష్, సిరిపురం నర్సయ్యతో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో

# ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రెండు కాంస్య పతకాలు

**కరీంనగర్ టౌన్, జూన్ 13, ( జనం సాక్షి)**
కరీంనగర్‌కు చెందిన ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తెలంగాణ 12వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విశేష ప్రతిభ కనబర్చి కళాశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకువచ్చారు. పోటీల్లో ఇద్దరు విద్యార్థులు కాంస్య పతకాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వారిని ఘనంగా అభినందించింది. బి.ఏ. ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఈ. విష్ణువర్ధన్ 20,000 మీటర్ల రేస్‌వాక్ విభాగంలో కాంస్య పతకం సాధించి తన అసాధారణ సహనశక్తి, క్రమశిక్షణ, పట్టుదల మరియు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. అదే విధంగా బి.ఏ. ద్వితీయ సంవత్సరం విద్యార్థి దుర్గం మాలుపతి 100 మీటర్ల పరుగుపందెంలో 10.70 సెకన్ల అద్భుత టైమింగ్ నమోదు చేసి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. తన వేగం, నైపుణ్యం, నిరంతర సాధనతో ఈ విజయాన్ని అందుకున్నారు. ఈ విజయాల నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ నితిన్ పాఠక్, టి. రాజయ్య, టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. సురేందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. అశోక్‌తో పాటు అధ్యాపక బృందం విజేతలను అభినందించారు. విద్యార్థుల అంకితభావం, కృషి, నిబద్ధత మరియు క్రీడల పట్ల ఉన్న ఆసక్తి ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, "విష్ణువర్ధన్ మరియు మాలుపతి సాధించిన విజయాలు కఠోర శ్రమ, క్రమశిక్షణ, సంకల్పబలం మరియు నిరంతర సాధనకు నిదర్శనం. వీరి ప్రతిభ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చింది. యువత పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేయాలి. భవిష్యత్తులో ఈ యువ క్రీడాకారులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు, రాష్ట్రానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. విద్యార్థుల విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల కుటుంబ సభ్యులందరూ విష్ణువర్ధన్, మాలుపతిలకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయాలు ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా రంగంలో ఉన్న ప్రతిభను మరోసారి రాష్ట్ర స్థాయిలో చాటాయని అభిప్రాయపడ్డారు.





# ఈజీఎస్ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**ముత్తారం జూన్ 13(జనంసాక్షి)**
ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామంలో ఉపాధి హామీ పనుల కూలీలకు సర్పంచ్ పోతిపెద్ది కవిత ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలకు అలసట ఏర్పడకుండా ఉండేందుకు మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి నీటిని పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఈజీఎస్ పనులు చేస్తున్న కూలీలకు కొంత ఉపశమనంగా ఉంటుందని అన్నారు. కూలీల డబ్బులు వారం వారం అకౌంట్ లో పడుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి మొగిలి శ్రీనివాస్, రత్న సురేష్, ప్రభాకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.




## లేబర్ కోడ్స్ పేరుతో వేజ్ బోర్డు అమలును అడ్డుకుంటే ఐక్య పోరాటాలు: ఏఐసీడబ్ల్యూఎఫ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శనివారం ప్రారంభమైన ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఈ ఐ సి డబ్ల్యూ ఎఫ్) వర్కింగ్ కమిటీ సమావేశాల్లో కార్మిక సమస్యలపై చర్చించారు. జాతీయ అధ్యక్షుడు జి.కె. శ్రీవాస్తవ జెండా ఆవిష్కరణ చేసి సమావేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ పేరుతో బొగ్గు గని కార్మికుల వేతనాలకు సంబంధిం చిన వేజ్ బోర్డు కమిటీని ఆలస్యం చేయడం సరికాదన్నారు. వేజ్ బోర్డు అమలును అడ్డుకుంటే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. బొగ్గు పరిశ్రమలో శాశ్వత ఉద్యోగాలను తగ్గించి కాంట్రాక్టు ఉద్యోగాలను పెంచుతున్నారని, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ బొగ్గు పరిశ్రమలను రక్షించేందుకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జాతీయ అధ్యక్షుడు సుదీప్ దత్తా, తపన్ సేన్, డి.డి. రామానందం, భూపాల్, మంద నరసింహారావు, తుమ్మల రాజారెడ్డి, ఎరవల్లి ముత్యంరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

### టీజీఎస్ ఆర్టీసీ ప్రభుత్వంలో

## విలీనం తాజా పురోగతిపై స్పష్టత

ఇప్పటికే ప్రత్యేకంగా సమావేశమై, విలీనానికి సంబంధించిన అన్ని సాంకేతిక, ఆర్థిక మరియు పరిపాలనాపరమైన అంశాలపై లోతైన సమీక్ష నిర్వహించింది. అదేవిధంగా సమ్మెకాలంలో మిగిలిన డిమాండ్లపై ఆర్టీసీ ఈడీ ల కమిటీ కార్మిక సంఘాల తో చర్చలు జరుపుతోంది. విలీన ప్రక్రియలో ప్రతి ఒక్క కార్మికుడి స్వరం వినిపించాలనేది క్యాబినెట్ సబ్ కమిటీ యాజమాన్యం ఉద్దేశ్యం. త్వరలో రాష్ట్రంలోని అన్ని డిపోలలో కార్మిక శాఖ పర్యవేక్షణ లో అత్యంత పారదర్శక పద్ధతిలో యూనియన్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాము. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా మెజార్టీ సాధించిన కార్మిక సంఘాల ప్రతినిధులను విలీన ప్రక్రియలో ప్రత్యక్ష భాగస్వాములను చేస్తాము. వారి నుంచి వచ్చే విలువైన సూచనలు, సలహాలను క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలనకు పంపి అందరికీ ఆమోదయోగ్యంగా, నూటికి నూరు శాతం పారదర్శకంగా విలీన తుది ప్రక్రియను పూర్తి చేస్తాము. మీ భవిష్యత్తుకు భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం.. ఎప్పటిలాగే మీ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాము.

## దేశంలో, రాష్ట్రంలో పెరుగుతున్న అవినీతి, ధరల పెరుగుదలపై యువజన పోరాటాలను ఉధృతం చేయాలి: పైడిపల్లి రమేష్..

**అంతర్గాం, జనంసాక్షి :**
అంతర్గాం మండలం పెద్దంపేట్ గ్రామంలోని భగత్‌సింగ్ భవన్‌లో ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) గ్రామ జనరల్ బాడీ సమావేశం బండి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ, దేశంలో హింస, ద్వేషం, అవినీతి, ధరల పెరుగుదలపై యువత చైతన్యవంతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి



అవకాశాలు కల్పించాలని, పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం పి.వై.ఎల్ పెద్దంపేట్ గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండి అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఈదునూరి బాబు సహా ఇతర కమిటీ సభ్యులను ఎంపిక చేశారు.

# సింగరేణి కార్మికుల కుల పరిరక్షణ.. సంక్షేమానికి..

### నిరంతరం పోరాటాలు చేస్తున్న బిఎమ్ఎస్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ( ఎస్ సి ఎం కే ఎస్ -బి ఎం ఎస్) చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై రామగుండం ఏరియా వర్క్‌షాప్‌కు చెందిన జనరల్ అసిస్టెంట్ కట్ల సురేష్ యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆయనకు కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎస్ ఎస్ సి ఎం కె ఎస్-బి ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏరియా వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ తుమ్మ గట్టయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కట్ల సురేష్ యూనియన్ సిద్ధాంతాలు, కార్మిక సంక్షేమం కోసం సంఘం చేపడుతున్న ఉద్యమాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని గుర్తించి యూనియన్‌లో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమార్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు, పదోన్నతులు, పని పరిస్థితుల మెరుగుదల కోసం ఎస్సి ఎంకేఎస్-బి ఎం ఎస్ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. కార్మికుల విశ్వాసాన్ని చూరగొంటూ యూనియన్ రోజురోజుకూ



బలోపేతమవుతోందని, వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు స్వచ్ఛందంగా యూనియన్‌లో చేరడం ఇందుకు నిదర్శనమని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారంలో సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని, కార్మికుల ఐక్యతతోనే వారి హక్కులను మరింత సమర్థవంతంగా సాధించగలమని పేర్కొన్నారు. యూనియన్‌లో చేరిన కట్ల సురేష్ కు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామగుండం?ఎ కేంద్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి మేడ రామ్మూర్తి, కేంద్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి ఆకుల హరీన్, సెంట్రల్ ట్రెజరర్ సాయవేణ సతీష్, రామగుండం?ఎఏ ఏరియా ఉపాధ్యక్షులు గట్టు శ్రీనివాస్, నాథడి శ్రీధర్ రెడ్డి, ఎస్ఆర్పి ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, జాయింట్ సెక్రటరీ సంగాని సాంబయ్య, పిట్ కార్యదర్శులు ఎల్లావుల కోటయ్య, పెంచాల వెంకటస్వామి, బొజ్జపల్లి నాగరాజు, ఆకుల కోటేష్, అలాగే శ్రీ చెన్న సతీష్, పి. అజయ్, పుప్పల నాగేంద్ర ప్రసాద్, నాగ అనిల్ సాగర్, బోడకుంట రాజేశం, సత్యనారాయణ, సాకలి అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, యూనియన్ నాయకులు కార్మికుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.